ప్రజాశక్తి
శనివారం 11 జనవరి 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

పరుగు పరీక్షను పర్యవేక్షిస్తున్న ఎస్పీ దామోదర్

పారదర్శకంగా దేహదారుఢ్య పరీక్షలు

ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కల్టెకరేట్

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు ఎలాంటి అవకతవకలకు, అనుమానాలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించామని ఎస్పీ ఏఆర్.దామోదర్ పేర్కొన్నారు. గత 10 రోజులుగా నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఉదయం ఐదు గంటల నుండి ప్రారంభమైన ఈ దేహదారుఢ్య పరీక్షలకు వచ్చే అభ్యర్థులకు ముందుగా సర్టిఫికెట్స్ వెరిఫికేషన్, తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను ప్రశాంతంగా విజయవంతం చేసినందుకుగాను పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు ఇతర విభాగాల సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ముఖ్యంగా ఈ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో అధికారుల పనితీరు అభినందనీయమన్నారు. అర్హత సాధించిన అభ్యర్థులంతా నిబద్ధతతో ఒక ప్రణాళిక ప్రకారం చదివి ఉద్యోగం సంపాదించా లన్నారు. ఈవెంట్స్‌లలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, పిటిసి డిఎస్పీ మాధవరెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

కష్టాల కడలిలో..

- జాలర్ల జీవన సమరం..
- వాయుగుండాల ప్రభావంతో తగ్గిన సముద్ర సంపద..
- మత్స్యకార భృతి అందక గంగపుత్రుల బెంగ..

ఐలా వలలో చేపలను వేరు చేస్తున్న మత్స్యకారులు (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల

సముద్ర సంపదే జీవనాధారంగా అనాదిగా కడలిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ఆర్థికంగా ఆటుపోట్లు తప్పడం లేదు. సముద్రపు అలల సాక్షిగా సముద్రపు కెరటాలలో కాలం వెళ్లదీస్తున్న గంగపుత్రులకు బతుకంతా బెంగగా మారింది. నిత్యం జీవనసమరంతో ప్రమాదమని తెలిసినా తప్పని జాలర్ల జీవన ప్రయాణం. సముద్ర సంపదపై ఆధారపడి జీవించే గంగపుత్రుల జీవన మనోవికాసానికి పూర్తిస్థాయిలో నిర్మాణాత్మకమైన పథకాలు అమలు జరగడం లేదు. ప్రభుత్వ సహకారం కొరవడిందని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరుస వాయుగుండాల ప్రభావాలు గంగపుత్రుల జీవన స్థితిగతులను అతలాకుతలం చేస్తోంది. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులు సముద్ర సంపద పెరుగుదలకు విఘాతం కలుగుతోంది. ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి అమలుచేస్తున్న పథకాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. సముద్ర సంపద జీవనాధారంగా అనాదిగా బతుకు వెళ్లదీస్తున్న కుటుంబాలు ప్రభుత్వం చేయూత కోసం ఎదురు చూస్తున్నాయి. గతేడాది వేట విరామ సమయం ముగిసి తిరిగి ఏడాది సమీపిస్తున్నా ఇప్పటివరకు మత్స్యకార భతి జాలర్ల ఖాతాలకు జమ కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకార భరోసా సైతం వీరికి అమలు చేయలేదు. వందలాది కిలోమీటర్లు విస్తరించి ఉన్న సముద్రతీరంలో వేలాది మంది గంగపుత్రులు జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో నిజాంపట్నం, అడవులదీవి, చీరాల, ఓడరేవు, బాపట్ల, రేపల్లె నియోజకవర్గాలు, పర్చూరు నియోజకవర్గంలో చిన్నగంజాం అనేక సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకారులు సముద్రం అలలపై చేపల వేటతోనే జీవనం సాగిస్తున్నారు. కొన్ని వేల కుటుంబాలు సముద్ర సంపద ఆధారంగా తరాల తరబడి జీవనం కొనసాగిస్తున్నాయి. వేట విరామ సమయంలో ఇప్పటికీ చాలా కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం నేటి వరకు అందకపోవటంతో వారిలో తీవ్ర నిరాశ వ్యక్తం అవుతోంది. మత్స్యకారులకు ఏటా వేసవిలో రెండు నెలల పాటు ప్రభుత్వం వేటవిరామం ప్రకటిస్తోంది. ఆ సమయంలో చేపల వేటపై నిషేధం ఉంటుంది. దీనికితోడు గడిచిన ఏడాదిలో నాలుగు తుఫాన్లు ▶ 2లో

నిధుల దారి మళ్లింపుతో

అభివృద్ధికి దూరంగా పంచాయతీలు

- కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు పూర్వ వైభవం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

శంకుస్థాపన చేస్తున్న మంత్రి గొట్టిపాటి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గత వైసీపీ ప్రభుత్వం నిధులను దారి మళ్లించడంతో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. దోర్నాల మండలంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్‌ను మంత్రి ప్రారంభించారు. ఐనముక్కల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మోట్ల మల్లికార్జున చెంచు గూడెం లో ప్రసిద్ధి చెందిన శ్రీ సిద్ధి మల్లికార్జునస్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రి గొట్టిపాటికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం మంత్రి గొట్టిపాటికి స్వామివారి శేష వస్త్రాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు..

ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా వివిధ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల అనంతరం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం, 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపుతో పాటు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.

చెంచుగూడేం సందర్శన

నియోజకవర్గ పరిధిలోని గూడేల్లో సుమారు 1750కి పైగా చెంచు కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసిన నేపథ్యంలో శుక్రవారం పెద్దదోర్నాల మండలంలోని మోట్ల మల్లికార్జున చెంచు గిరిజన గూడేన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సందర్శించారు. అక్కడి చెంచుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెంచులు మంత్రి గొట్టిపాటిని తమ సంప్రదాయ రీతుల్లో సన్మానించారు. కార్యక్రమాలలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు, నాయకులు ఎరువ మల్లికార్జునరెడ్డి, భట్టు సుధాకర్‌రెడ్డి, భట్టు రమణారెడ్డి, సుబ్బారెడ్డి, మాబు, జనసేన మండల కన్వీనర్ మురళి, చెంచు సంఘం నాయకులు మంతన్నతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పర్సనల్‌గా

నా వద్దకొస్తేనే పాస్.!

- లేదంటే ఫెయిల్ మార్కులు వేస్తా..
- విద్యార్థులను లైంగికంగా వేధిస్తున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న సిఐ శ్రీకాంత్

ప్రజాశక్తి-మద్దిపాడు, ఒంగోలు

'పర్సనల్‌గా నా వద్దకు వస్తే నీకు పరీక్షల్లో మంచి మార్కులు వేస్తా... లేకపోతే మార్కులు లేకుండా చేసి ఫెయిల్ చేస్తా..' అంటూ బిఎఅండ్‌కేఆర్ ఫార్మసీ కాలేజీ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడు. సదరు విద్యార్థినులు మద్దిపాడు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.

ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ కథనం ప్రకారం... మద్దిపాడు మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు గ్రామ సమీపంలో నేషనల్ హైవే పక్కన బిఎ అండ్ కేఆర్ ఫార్మసీ కాలేజీలో నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామానికి చెందిన స్వర్ణ రాజశేఖర్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ కాలేజీలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు క్లాసులు జరుగుతుంటాయి. కాలేజీలో హాస్టల్ వసతులు, సెక్యూరిటీ సరిగ్గా లేనందున విద్యార్థినులు ఒంగోలులోని అంజయ్య రోడ్డులోని లేడీస్ హాస్టల్‌లో ఉంటూ కాలేజీకి వెళ్లి వస్తూ ఉన్నారు. కొద్దిరోజుల నుంచి ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అయిన స్వర్ణ రాజశేఖర్ విద్యార్థినులను సింగిల్‌గా తన ఆఫీసులోకి పిలిచి, వారితో 'ప్యాంటు సైజు ఎంత, నువ్వంటే నాకిష్టం, పర్సనల్‌గా నా వద్దకు వస్తే నీకు అంతర్గతమైన పరీక్షలలో మంచి మార్కులు వేస్తా.. లేకపోతే మీకు మార్కులు లేకుండా చేసి ఫెయిల్ చేస్తా..' అని బెదిరిస్తూ అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఎవరైనా గట్టిగా అడిగితే 'మీ సబ్జెక్ట్స్ ఆపుతాం.. మీ సీనియర్స్‌ని అడిగి తెలుసుకోండి' అంటూ డబుల్ మీనింగ్ డైలాగ్‌తో మాట్లాడుతూ అసభ్యకరంగా తిడుతూ.. లైంగికంగా వేధిస్తున్నాడు. కాలేజీకి ఆలస్యంగా వచ్చినప్పుడు 'బయట ఎవరితో తిరిగి వస్తున్నావు.. నాతో చనువుగా ఉండకపోతే మీ తల్లిదండ్రులకు ఎవరితో తిరుగుతున్నావో, ఎక్కడ తిరుగుతున్నావో చెబుతా..' ▶ 2లో

కష్టాల 'కడలి'లో..

(మొదటిపేజీ తరువాయి)

చోటు చేసుకోవడం మత్స్యకారుల జీవన ప్రమాణాలను మరింత కుంగదీస్తోంది. విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే మత్స్య సంపదపై ఆధారపడి జీవించే మత్స్యకారులకు కనీస సౌకర్యాలు కరువయ్యాయి. దేశంలోనే మత్స్య సంపదలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉంటూ వచ్చింది. గత ఏడాది నవంబర్ డిసెంబర్లో వరుస వాయుగుండ ప్రభావాలు సముద్ర సంపదకు తీవ్ర అవరోధంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకార భరోసా వీరికి అందలేదు. చేపల వేటలో తాజాగా సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. ప్రభుత్వం ద్వారా మత్స్యకారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, సబ్సిడీపై పడవలు ఇతర పరికరాలు వీరి దరికి చేరడం లేదు. దీనిపై మత్స్యకారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గంగపుత్రుల జీవన మనోవికాసానికి వారు ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ వనరులు ప్రభుత్వం కల్పించాలని మత్స్యకార సంఘాలు కోరుతున్నారు. గత ఏడాది కొన్ని నెలల తరబడి ఉపాధి లేక గంగపుత్రులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అప్పట్లో చాలామందికి ఉపాధి అవకాశాలు లేక అనేక ఇక్కట్లకు గురయ్యారు. ప్రభుత్వం అందించే పథకాలు కొందరికి అందలేదని మత్స్యకార సంఘాల నాయకులు తెలిపారు.

స్థానికంగా బాపట్ల నియోజకవర్గంలో అడవి పల్లెపాలెం వద్ద ఈపురుపాలెం స్ట్రైట్ కట్ డ్రైన్ వద్ద పడవలు నిలుపుకునేందుకు జెట్టి నిర్మాణం చేపట్టాల్సి ఉంది. గతంలో ప్రభుత్వం ప్రకటించినప్పటికీ దాని అతీగతీ లేదు. బాపట్ల సూర్యలంక ప్రాంతంలో గంగపుత్రులు వేటాడి తెచ్చిన చేపలను లారీలకు లోడ్ చేసేందుకు, ఎండబెట్టుకునేందుకు డ్రై ప్లాట్‌ఫారాలు లేవు. బాపట్ల – సూర్యలంక రహదారి పైనే చేపలను పోసి లారీలకు లోడ్ చేయాల్సి వస్తోంది. ఆ రహదారిపై దుర్గంధం వెదజల్లడంతో ప్రతినిత్యం సూర్యలంకకు విచ్చేసే పర్యాటకులు చేపల వాసనతో అల్లాడిపోతున్నారు. ప్రధానంగా కార్తీక మాసం నుండి జనవరి ఫిబ్రవరి నెలల వరకు ఇలా వలలతో వేటాడి తెచ్చే చేపలను ఈ రోడ్డుపైనే పోసి లారీలకు లోడ్ చేస్తూ ఉంటారు. దీంతో సూర్యలంకకు విచ్చేసే ప్రయాణికులు పర్యాటకులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. తీరంలో మత్స్యకారులు కుటుంబాలకు చేపట్టాల్సిన అభివద్ధిని ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. తమ జీవన పరిస్థితులను అర్థం చేసుకొని ఆదుకోవాలని గంగపుత్రులు కోరుతున్నారు.

నేడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

వడ్డే ఓబన్న

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ సమర యోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరుడు వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిలకు గిద్దలూరు నియోజకవర్గ వడ్డెర సామాజికవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు నియోజకవర్గ వడ్డెర సంక్షేమ అధ్యక్షులు మల్లెబోయిన శ్రీను తెలిపారు. శనివారం రాష్ట్రస్థాయిలో అధికార లాంఛనాలతో వడ్డే ఓబన్న జయంతి నిర్వహిస్తున్నారని అన్నారు. గిద్దలూరు ప్రాంతంలో కూడా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో పాటు తిరిగిన ఆనవాళ్లు చరిత్రలో ఉన్నాయని తెలిపారు. వడ్డే ఓబన్న 1807 జనవరి 11వ తేదీన రాయలసీమ రేనాటి ప్రాంతంలో జన్మించి రేనాటి వీరుడుగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రధాన అనుచరుడిగా, సైన్యాధ్యక్షుడిగా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించినట్లు తెలిపారు. 1846లో జగన్నాథకొండ వద్ద జరిగిన యుద్ధంలో వడ్డే ఓబన్న వీరమరణం పొంది అమరుడైనట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేరంగుల శేఖర్, కుంచాల వెంకటేశ్వర్లు, ఈర్ల అల్లూరయ్య, తురక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ర్యాలీ, నిరసన నిర్వహించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ నగర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకట్రావు, పి ఆంజనేయులు మాట్లాడుతూ సమ్మెకాలపు ఒప్పందపు జీవో అమలు చేయాలని డిమాండ్ చేశారు. దహన సంస్కారాలకు రూ.20,000 ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా రిటైర్మెంట్‌ను 62 సంవత్సరాలకు పెంచాలని, ఇంజనీరింగ్, కోవిడ్, ఎన్ఎంఆర్ వర్కర్స్‌కు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కోవిడ్ కార్మికులను ఆప్కోస్‌లో చేర్చి వేతనం ఇవ్వాలని, కార్మికుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి పి పద్మ, పి కోటేశ్వరరావు, ఎలీషా, ఆంద్రి, రామాంజనేయులు, పిచ్చయ్య, బి ఏడుకొండలు, చెన్నయ్య పాల్గొన్నారు.

పర్సనల్‌గా నా వద్దకొస్తేనే పాస్..

(మొదటిపేజీ తరువాయి)

అని బెదిరిస్తున్నాడు. విద్యార్థులు కాలేజీ నుంచి బయటకు వచ్చినప్పుడు ఫాలో అవుతూ ఉండేవాడు. అతని వేధింపులు తట్టుకోలేక విద్యార్థినులు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే నిందితుడిని అరెస్టు చేశారు. ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్, మద్దిపాడు ఎస్ఐ శివరామయ్య, మహిళా ఏఎస్ఐ వెంకటలక్ష్మి కాలేజీకి వెళ్లి విద్యార్థినులతో మాట్లాడారు. వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరారు.

డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ భాగ్యనగర్ నివాసము. తోటకూర వెంకటేశ్వరరావు అను నేను యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నేను తోటకూర వెంకటేశ్వరరావు S/o రమణయ్య (late)భాగ్యనగర్ మూడవ లైను ధీరజ్ అపార్ట్మెంట్ నెంబర్ 105నుండి డాక్యుమెంట్ నెంబర్ 3677/2005 రిజిస్టర్ విక్రయ పత్రం నెంబర్ 3677/2005ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ తేదీ:04-01-2025న కోర్టుసెంటర్లో జిరాక్స్ తీసుకొని వచ్చుచుండగా నా డాక్యుమెంట్ పోయింది. ఎంత వెతుకినా నా డాక్యుమెంట్ దొరకలేదు. కావున సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ గాని సెల్ నెంబర్ గాని సమాచారం తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
తోటకూర వెంకటేశ్వరరావు
S/o రమణయ్య (లేట్)
భాగ్యనగర్ మూడవ లైన్ ధీరజ్ అపార్ట్మెంట్ ప్లాట్ నెంబర్ 105 ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా
Cell No : 9963636345

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTES
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT BAPATLA,BAPATLA DISTRICT
ARBITRATION CLAIM PETITION No. 21 / 2022

Between :
M/s. SHRIRAM CHITS INDIA (P) LTD., Chirala Branch, Rep by its Legal Manager / G.P.A.Holder - Disputant.

And

K Hymavathi Reddy
& Others - Opponents

2. **Edara Yashwanth Kumar,** S/o.**Srinivasulu,** aged about 57 years, Sri Aishwarya Aqua feeds, R/o:-Flat No.304,Nirmal Height, Nirmal Nagar, 1st Line, Ongole, Prakasam Dist. 523002.

Whereas the above named disputant has instituted a claim for recovery of **Rs.2,15,400/-** against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the **20 TH Day of JANUARY 2025** at O/o District Registrar, **Bapatla** 02.00 P.M in the AFTERNOON, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, BAPATLA

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
OS No : 39/2024

ఊర చెరువు Rep by its E.O.Venkata subbarao B.nidamanuru ... వాది

వర్సెస్

ఆళ్ల శ్రీనివాసరెడ్డి ... ప్రతివాది

To

ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి పాముల రెడ్డి, వయస్సు 35 సంవత్సరాలు, R/o బి.నిడమానూరు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన దావాలో నీవు ప్రతివాదివై ఉన్నావు నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు పై నెంబరు దావాలో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ కాలయాపన చేయడం వలన శ్రీ కోర్టు వారు నీయొక్క హాజరు నిమిత్తం తేదీ:28-01-2025కి వాయిదా వేసి యున్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచకొనవలెను లెని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
T. శ్రీలక్ష్మి
న్యాయవాదులు, ఒంగోలు

టిడిపి నాయకుడు కిరణ్ అంతిమయాత్ర

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని కె బిట్రగుంట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు యర్రా కిరణ్ బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన భౌతిక కాయానికి జరుగుమల్లి మాజీ జడ్‌పిటిసీ దామచర్ల పూర్ణచంద్రరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిరణ్ అంతిమయాత్ర శుక్రవారం నిర్వహించారు. కిరణ్ అంతిమయాత్రలో ఆయనకు నివాళిగా గ్రామస్తులు పూలవర్షం కురిపించారు. కిరణ్ భౌతికకాయం వాహనంపై ఉంచి ఊరేగింపుగా తరలించారు. అంతిమ యాత్ర కార్యక్రమంలో జరుగుమల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, కొండపి మాజీ ఏఎంసి చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి, మందలపు గాంధీ చౌదరి, వట్టిగుంట శివాజి, మద్దినేని వినోద్, భారీగా గ్రామస్తులు పాల్గొన్నారు.

BEFORE THE BON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C.107 OF 2024

Between :
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole Branch, Rep.by its Manager / Forema - Plaintiff

AND

Badugu Yallamanda
& Others - Defendants

Notice

To,
OPP4 : **Talluri Ravi,** S/o **T.Prasad Rao,** Occ: Record Asst. Information & Public Relation Department, Ram Nagar, 1st Line, Ongole, Prakasam Dist. D.No. 5-386, Ravi Anjaneyulu Street, Ongole, Prakasam Dist-523002.

Notice

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of **Rs.1,49,121/-** with subsequent interest and costs and the matter stands posted to **21-01-2025 at 10.30 A.M** for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 A.M failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY FEGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT.LTD. ONGOLE.

BEFORE THE BON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C.102 OF 2024

Between :
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole Branch, Rep.by its Manager / Forema - Plaintiff

AND

Vema Vijaya Chandra
& Others - Defendants

Notice

To,
OPP1: **Vema Vujaya Chandra,** S/o **V.Ramanjineyulu,** Occ: M/s. Visweswara Fashions, D.No.13-9-54/45 Polimera road, Chirala Post, Prakasam Dist-523155, D.No.80, M.G.H. Colony, Chirala, Prakasam Dist-523155.
OPP2: **Pathan Valiba,** S/o **P.Moulali,** Occ: K.K. Company, D.No.17-10/A, Station Road Vetapalem Post, Prakasam Dist-523187, D.No.13-111, Near Pothu Raju Sila, Epurupalem Post Chirala Md, Prakasam Dist-523166.
OPP4 : **Addepalli Naga Venkata Krishna,** S/o **A.Venkata Narayana Rao,** Occ: Cashew Business Whole sale & Retail Rly Station Road, Vetapalem Post, Prakasam Dist. R/o. Tirumala Enclave, Flat No.507, 5th Floor, Muntavari Center, Chirala Post, Prakasam Dist-523155.
OPP5: **Vema Jaya Chandra,** S/o **V.Ramanjineyulu,** Occ: D.No.80, M.G.H. Colony, Chirala, Prakasam Dist-523155.

Notice

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of **Rs.3,34,338/-** with subsequent interest and costs and the matter stands posted to **21-01-2025 at 10.30 A.M** for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 A.M failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY FEGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT.LTD. ONGOLE.

BEFORE THE BON'BLE CHIT REGISTRAR AT ONGOLE
A.R.C.110 OF 2024

Between :
M/s. Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole Branch, Rep.by its Manager / Forema - Plaintiff

AND

Addepalli Nagar Venkata Krishna
& Others - Defendants

Notice

To,
OPP1: **Addepalli Nagar Venkata Krishna,** S/o **A.Venkata Narayana Rao,** Occ: Cashew Business Whole sale & Retail Rly Station Road, Vetapalem Post, Prakasam Dist. R/o. Tirumala Enclave, Flat No.507, 5th Floor, Muntavari Center, Chirala Post, Prakasam Dist-523155.
OPP2: **Pathan Valiba,** S/o **P.Moulali,** Occ: K.K. Company, D.No.17-10/A, Station Road Vetapalem Post, Prakasam Dist-523187, D.No.13-111, Near Pothu Raju Sila, Epurupalem Post Chirala Md, Prakasam Dist-523166.
OPP3: **Vema Vujaya Chandra,** S/o **V.Ramanjineyulu,** Occ: M/s. Visweswara Fashions, D.No.13-9-54/45 Polimera road, Chirala Post, Prakasam Dist-523155, D.No.80, M.G.H. Colony, Chirala, Prakasam Dist-523155.
OPP5 : **Addepalli Lakshmi Tulasi,** W/o **A.Naga Venkata Krishna,** Occ: Cashew Business, Vetapalem Post, Prakasam Dist. R/o. Tirumala Enclave, Flat No.507, 5th Floor, Muntavari Center, Chirala Post, Prakasam Dist-523155.

Notice

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of **Rs.3,34,338/-** with subsequent interest and costs and the matter stands posted to **21-01-2025 at 10.30 A.M** for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 A.M failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY FEGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT.LTD. ONGOLE.

శ్రీయుత ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
OS No : 37/2024

ఊర చెరువు Rep by its E.O.Venkata Subbarao B.Nidamanuru ... వాది

వర్సెస్

ఆళ్ల శ్రీనివాసరెడ్డి ... ప్రతివాది

To

ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తండ్రి పాముల రెడ్డి, వయస్సు 35 సంవత్సరాలు, R/o బి.నిడమానూరు గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన దావాలో నీవు ప్రతివాదివై ఉన్నావు నీపై వాది బాకీ రాబట్టుకొనుటకు దావా వేసినారు పై నెంబరు దావా లో కోర్టు వారు నీకు అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ కాలయాపన చేయడం వలన శ్రీ కోర్టు వారు నీ యొక్క హాజరు నిమిత్తం తేదీ 28-01-2025కి వాయిదా వేసి యున్నారు కావున ఆరోజు ఉదయం 10:30 కి పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచకొనవలెను లెని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చింతం వెంకటరామిరెడ్డి
T. శ్రీలక్ష్మి
న్యాయవాదులు, ఒంగోలు

సాంకేతిక ఆలోచనలతో అద్భుత ప్రదర్శనలు

'సెయింట్ ఆన్స్' కళాశాల సెక్రెటరీ వనమా రామకృష్ణారావు

ప్రజాశక్తి-వేటపాలెం

సాంకేతికంగా విన్నూతన ఆలోచనలతో ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ ఆర్టిఫీషిల్ ఇంటలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ విభాగ విద్యార్ధులు అద్భుత ప్రదర్శన కనబరిచినట్లు సెయింట్ ఆన్స్ కాలేజీ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల సెక్రెటరీ వనమా రామకష్ణారావు తెలిపారు. ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ ఆర్టిఫీషిల్ ఇంటలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ విభాగ విద్యార్ధులకు బూట్ క్యాంప్ హ్యాకథాన్ వర్క్ షాప్ ముగింపు సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. జగదీశ్ బాబు మాట్లాడుతూ హాక్ బోట్స్ వారి ఆధ్వర్యంలో ఈ వర్క్ షాప్ నిర్వహించినట్లు చెప్పారు బూట్ క్యాంప్ హెకధాన్ పోటీ వల్ల విద్యార్ధులు వివిధ సాంకేతిక అంశాలల్లో నైపుణ్యం సాధించినట్లు తెలిపారు. ఎఐఎంఎల్ విభాగాధిపతి హరికిషన్ తెలిపారు. ఈ బూట్‌క్యాంప్‌ను హెకథాన్‌ను మహన్ సూర్య, వారి బదం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఐటిటి విభాగాధిపతి ఇంద్రనీల్ తెలిపారు. ఈ క్యాంప్‌లో విద్యార్ధులు వివిధ బందాలుగా పాల్గొన్నారు. మహన్ సూర్య వారి బదం105 ప్రాజెక్టులపై అవగాహన కల్పించి ప్రయోగాలను నిర్వహించారు. వ్యవసాయ, ఆరోగ్య, రక్షణ, రవాణా సాంకేతిక రంగాలలో వివిధ అంశాలకు సంబంధించి విన్నూతన పరిష్కారాలు ఆవిష్కరించారు. మూడో రోజూ విద్యార్థుల బందాలు తమ ప్రాజెక్టులను న్యాయ నిర్ణేతల ఎదుట ప్రదర్శించారు. ప్రరదర్శనలో సాంకేతికంగా, విన్నూతన ఆలోచనలతో అత్భుత ప్రదర్శన కనబరచిన మొదటి రెండు బందాలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ (అక్రిడిటేషన్)సి. సుబ్బారావు, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ ఆర్టిఫీషిల్ ఇంటలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ విభాగం అధ్యాపకులు, బిటెక్ రెండు ,మూడు సంవత్సరాల విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పిఎస్. నవీన్ కుమార్ , సిహెచ్.సురేష్ బాబు కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న రామకృష్ణారావు

మృతి చెందిన ఎఆర్ ఎఎస్ఐ సంపూర్ణరావు

రోడ్డు ప్రమాదంలో ఎఆర్ ఎఎస్ఐ మృతి

ప్రజాశక్తి - చీరాల

సంపూర్ణరావు (ఫైల్)

బైకును కారు ఢీకొన్న ఘటనలో ఎఆర్ ఎఎస్ఐ మృతి చెందాడు. ఘటన ఈపురుపాలెం – వెదుళ్లపల్లి చెక్ పోస్ట్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. చీరాలలోని పేరాలలో నివాసం ఉంటున్న ఎఆర్ ఎఎస్ఐ సంపూర్ణరావు (50) బాపట్లలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిం చేందుకు బైకు వెళుతున్నాడు. అదే సమయంలో బైకు ఢీకొన్న కారు ఢీకొంది. దీంతో సంపూర్ణరావు అక్కడిక్కడే మృతిచెందాడు. బైకును ఢీకొన్న కారు ప్రకాశంజిల్లా దొనకొండ ఎస్ఐ విజయ్ కుమార్‌ది పోలీసులు నిర్ధారించారు. ఈపూరుపాలెం ఎస్ఐ చంద్రశేఖర్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో టిడిపి నాయకుడు సుబ్బయ్య మృతి

ప్రజాశక్తి - పంగులూరు

సుబయ్య(ఫైల్)

కారు బైకును ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని వెంకటాపురం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని అలవలపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వజ్జా సుబ్బయ్య(58) శుక్రవారం మృతిచెందాడు. మృతుడు వ్యక్తి పనుల నిమిత్తం బైకుపై అద్దంకి వెళ్లాడు. పనులు ముగించుకొని ఇంటికి వస్తుండగా వెంకటాపురం సమీపంలో చిలకలూరిపేట వైపు వేగంగా వెళుతున్న కారు ఢీ కొంది. దీంతో సుబ్బయ్య మృతిచెందాడు. ఈవిషయం గురించి తెలుసుకున్న టిడిపి నాయకులు గుర్రం ఆదిశేఖర్, షేక్ మస్తాన్‌వలి, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, కోమటి ప్రసాదు తదిరులు సుబ్బయ్య మతదేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు సుబ్బయ్య భార్య, కుమారుడు ఉన్నారు. సుబ్బయ్య మృతి పట్ల టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్‌బాబు, కె.ఏడుకొండలు సంతాపం తెలిపారు.

'విజ్ఞాన్'లో సంక్రాంతి సంబరాలు

రేపల్లె : సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేే ందుకు పండుగలు దోహద పడతాయని విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సాజిద్ పాషా తెలిపారు. విజ్ఞాన్ ఒకేషనల్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కతి, సాంప్రదాయాలకు మన దేశం పుట్టినిల్లు అని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలు అభివద్ధి చెందిన దేశ విదేశాలలో ఉద్యోగ వ్యాపారాలలో స్థిరపడినప్పటికీ ప్రజలు సంక్రాంతి పండుగ రోజు గ్రామీణ ప్రాంతాలకు రావడం ఆనవాయితీగా జరుగుతుందని చెప్పారు. సంక్రాంతి పండుగ విశిష్టత గుఉరించి వివరించారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రిజ్వానా, ఉపాధ్యాయులుపాల్గొన్నారు

మహేద్రనాథ్‌ను సన్మానిస్తున్న నాయకులు

మహేంద్రనాథ్‌కు సన్మానం

ప్రజాశక్తి -వేటపాలెం

టిడిపి చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత దేవస్థానం కమిటీ అధ్యక్షుడు పొగడదండ వెంకట సుబ్బారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు మహేంద్రనాథ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, టిడిపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు

గోకులం షెడ్లను ప్రారంభిస్తున్న వీరయ్య

గోకులం షెడ్లు ప్రారంభం

ప్రజాశక్తి- చిన్నగంజాం

గోకులం షెడ్లను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు పొద వీరయ్య తెలిపారు. చిన్నగంజాం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన ఐదు గోకులం షెడ్లకు శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ. శ్రీనివాసమూర్తి, పంచాయతీరాజ్ ఎఇ డి.దాసు, చినగంజాం గ్రామపంచాయతీ సర్పంచి రాయని ఆత్మరావు , ఉప సర్పంచి చెరుకూరి రాఘవయ్య , ఎపిఒ జె. లక్ష్మీదేవి , టెక్నికల్ అసిస్టెంట్లు పి. రాజశేఖర్, ఎస్.సుదర్శన్, ప్రసన్న, కె.మారుతి ,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ , గ్రామ పెద్దలు , టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను పటిష్టం చేయాలి

ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల

ప్రజాశక్తి -బాపట్ల

మాట్లాడుతున్న చెన్నుపాటి మంజుల

ప్రభుత్వ విద్య పటిష్టతకు కృషి జరగాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల తెలిపారు. ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ నూతలపాటి పరమేశ్వరరావు తతీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం విద్యా సదస్సు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎ. శేఖర్ బాబు అధ్యక్షత వహించిన సదస్సులో మంజుల మాట్లాడారు. నూతలపాటి పరమేశ్వరరావు తన తుది శ్వాస వరకూ ఎపిటిఎఫ్‌ను శ్వాసించారన్నారు. రాష్ట్ర కార్యదర్శి చాంద్ బాషా మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో విద్యారంగ ప్రగతికి,ఉపాధ్యాయ సంక్షేమానికి పరమేశ్వర రావు రాజీలేని పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు షేక్ జిలాని, ఎం. పద్మావతి,కె.బసవలింగారావు,ఎండి. ఖాలిద్, వివి రవికుమార్, డి. శ్రీనివాసులు,వై. నేతాంజనేయ ప్రసాద్, విజయసారథి, బి.రఘుబాబు, మాడుగుల కిషోర్, ఎంఇఒ సుభాచంద్, యుటిఎఫ్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అద్దంకి

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

మొక్కజొన్నలో కత్తెర పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని దర్శిలోని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని చిన కొత్తపల్లి మరియు కొత్తరెడ్డి పాలెం ,సింగరకొండ పాలెం గ్రామాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ కత్తెర పురుగు నివారణ కోసం క్లోరోఫైరీఫాస్ 50 శాతం ఇసి 500 ఎంఎల్ ఎకరాకు లేదా న్యూవలరాన్ 10 శాతం ఇసి ఎకరాకు 100 ఎంఎల్ నీటిలో కలిపి మొవ్వులో పడేటట్లు పిచికారీ చేయాలన్నారు. లేత మొక్కజొన్నల్లో భాస్వరం లోపం కనిపిస్తుందని, దాని నివారణ 19.19.19 ఎకరానికి కేజీ పిచికారీ చేయాలన్నారు. భాస్వరం లోపం ఉన్న మొక్కల ఆకులు వంకాయ రంగులో కనిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి వ్యవసాయ సహాయ సంచాలకులు రత్న కుమారి,బాపట్ల శాస్త్రవేత్త ఉష,అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్,ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- అమృతలూరు

మండల పరిధిలోని మూల్పూరు దళిత వాడకు చెందిన కొండూరు రత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె కుటుంబ సభ్యులకు టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గుత్తిపాటి భాను గంగాధర్ రూ.10 వేల రూపాయల ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. గంగాధర్ వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న భాను గంగాధర్

12న హాకీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

సత్యసాయి జిల్లా మదనపల్లి బిటి కళాశాలలో ఈ నెల 17 నుంచి 19 వరకూ నిర్వహిస్తున్న 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ మెన్ అంతర్ జిల్లాల హాకీ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనే బాపట్ల జిల్లా హాకీ జట్టును ఈ నెల 12న ఎంపిక చేయనున్నట్లు జిల్లా కార్యదర్శి బోయిన వీరచంద్ర శుక్రవారం తెలిపారు. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం హైస్కూల్ ఆవరణలో జిల్లా జట్టు ఎంపిక నిర్వహించనున్నట్లు తెలిపారు. హాకీ జట్టు ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. 2009 జనవరి 1 తర్వాత జన్మించిన వారు ఒరిజినల్ ఆధార్ కార్డు, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, స్కూల్ స్టడీ సర్టిఫికెట్ తీసుకొని రావాలన్నారు. పూర్తి వివరాలకు బోయిన వీరచంద్ర, జిల్లా హాకీ కార్యదర్శి, 9704669060 సెల్ నంబరును సంప్రదించాలన్నారు.

11నుంచి సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - కొల్లూరు

సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ప్రజానాట్యమండలి, వ్యవసాయ కార్మిక సంఘం ,విద్యా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను వ్యవసాయ కార్మిక సంఘం కొల్లూరు మండల కమిటీ సభ్యులు బొనిగల సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, పరుగు పందేలు,మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 11 అనంతవరం రామాలయం వద్ద ఆటలు పోటీలు నిర్వహించనున్నట్లుతెలిపారు.12న పోలీస్ స్టేషన్ రోడ్డు, పాత ఎస్‌బిఐ ఏటీఎం ఎదురు బజారులో ఆటలు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 13న తోకల వానిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద ఆటలు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోటీల్లో ప్రథమ ,ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు అంద జేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

13న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీపోలేరమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13న నాగుల పాలెంలో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు అడ్డగడ పద్మ, చాగంటి సుమిత్ర ఓ ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా 15,116, ద్వితీయ బహుమతిగా 10,116, తతీయ బహుమతిగా 5,116 అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ పోటీల్లోనే పాల్గొనే వారు రూ.200 ప్రవేశ రుసుము చెల్లించి తమ పేర్లను 11వ తేదీ లోపల నమోదు చేయించు కోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 76739 39867, 9948550440 నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-పర్చూరు

ఆళ్ల మరియు చీరాలలోని అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని ఆసరా వద్ధుల ఆశ్రమంలో శు క్రవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎముకలు, ఊపిరితిత్తులు, శ్వాసకోశ, దంత, గుండెకు సంబంధించిన వ్యాధులు, బిపి,షుగర్‌కు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ గోపి వర్మ, డాక్టర్ రంగనాథ్ రెడ్డి, డాక్టర్ సజ్జ ఆధ్వర్యంలో సుమారు 100 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. నిర్వాహకులు వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భవనం శ్రీనివాస రెడ్డి, జయలక్ష్మి ఆశ్రమ సిబ్బంది, వైద్య సిబ్బందికి, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది బాలాజీ,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలని..

కార్మికుల రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి- అద్దంకి

సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షను ఏపి వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు డి.గంగాధర్ ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు 2023 డిసెంబర్ 26 నుంచి 2024 జనవరి 10 వరకూ 17 రోజులు పాటు సమ్మె నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలో ప్రభుత్వం కార్మికులతోత చర్చలు జరిపి దశలవారీగా మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రిలే నిరాహార దీక్షలను చేపట్టినట్లు తెలిపారు. కార్మికుల దీక్షకు వ్యవసాయ కార్మిక సంఘం తరఫున పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దీక్షల్లో శానిటేషన్ ఇంజినీర్ విభాగం కార్మికులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పి. ఆదాం, అద్దంకి మున్సిపల్ వర్కర్ యూనియన్ కార్యదర్శి జి. భీష్మ,డి.అలివేలమ్మ, ఇంజినీరింగ్ విభాగం నాయకులు ఉసురుపాటి సామ్యూలు. వి. జాను, కె.మారుతి, డి.జాషువా,మార్కు,లక్ష్మీనారాయణ,అంజమ్మ పాల్గొన్నారు.

బాపట్ల : గతంలో సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికులతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు.

అద్దంకిలో మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. మజుందర్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులతో గతంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు చర్యలు వెంటనే తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 36 ప్రకారం ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలన్నారు. దహన సంస్కారాలకు ఇస్తున్న మొత్తాన్ని రూ.20, 000 పెంచాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకుడు కె. శరత్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రమాదకరమైన పనులలో విధులు నిర్వహిస్తున్నారని, అయినప్పటికీ వారి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించక పోతే రాబోవు కాలంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం ,అశోక్ సుబ్బారావు, హరిబాబు, సామిరెడ్డి ,ప్రమీల, ఏసమ్మ, అనసూయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చీరాల: మున్సిపల్ కార్మికులకు గతంలో సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పురపాలక సంఘ కార్యాలయం వద్ద కార్మికులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు.కార్మికుల సర్వీసును బట్టి పర్మినెంట్ చేయాలన్నారు.జీవో నంబరు 36 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచినట్లు తెలిపారు. సమ్మెకాలపు ఒప్పందాల జీవోను జారీ చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ పి. నారాయణ, ఉన్నతాధికారులను అనేక సార్లు కలిసినా స్పందన లేదన్నారు. ఇంజినీరింగ్ కార్మికులు సుమారు 13 వేల మంది అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా కన్వీనర్ చిమటా వీరాస్వామి అధ్యక్షత వహించారు. దీక్షల్లో యూనియన్ నాయకులు వై. సింగయ్య , ఎన్.రాజు, ఎం. శంకర్, షేక్ చాంద్ బాషా, పండ్లూరి సురేష్, కాంతారావు, సుమన్, నిర్మల, సుభాషిణి కూర్చున్నారు. కార్మికుల దీక్షలకు పురపాలక సంఘం ఉద్యోగుల సంఘం నాయకుడు మద్రి మాల్యాద్రి, రాజశేఖర్, కె.శ్రీనివాసరావు, జెవివి రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, యుటిఎఫ్ నాయకులు పాలేటి సురేష్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు రామిరెడ్డి, సిఐటియు నాయకులు ఎన్. బాబూరావు, ఎం.వసంతరావు, పి. కొండయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు కె. మనోజ్, బి. సుబ్బారావు, మున్సిపల్ ఫెడరేషన్ నాయకులు ఇమ్మనియేల్, డి. ప్రభాకర్ తదితరులు మద్దతు తెలిపారు.

చీరాలలో రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న కార్మికులు

బాపట్లలో రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న కార్మికులు

మంత్రి అనగాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు,

మంత్రి సత్యప్రసాద్‌కు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న హోంమంత్రి అనిత

బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నిజాంపట్నం : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకలను జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నర్రా సుబ్బయ్య దంపతులు కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నర్రా సుబ్బయ్య నిజాంపట్నం నుంచి భారీ బైక్ ర్యాలీగా రేపల్లెకు తరలి వెళ్లి మంత్రి అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి. గంగరాజు, యన్. సునీల్ కుమార్ యన్. పోల్రాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిజాం పట్నంలో కేక్ కట్ చేస్తున్న నర్రా సుబ్బయ్య దంపతులు

సమాచారం లేకుండానే..

మండల సమావేశం వాయిదా

బయట నిలబడిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండల సమావేశం శుక్రవారం జరగాల్సింది. దీనికి సంబంధించి వారం రోజుల క్రితమే సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు, మండల పరిధిలోని అధికారులకు సమాచారం అందించారు. దీంతో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమావేశం కోసం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. అయితే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దోర్నాలలో పర్యటిస్తున్న నేపథ్యంలో అధికారులంతా దోర్నాల వెళ్లినట్లు సమాచారం. దీంతో సమావేశం వాయిదా పడింది. వచ్చిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమావేశం వాయిదా వేస్తున్నట్లు గ్రూపులో పెట్టినా సరిపోయేది. తీరా సమావేశానికి వచ్చిన తర్వాత అధికారులు రాకపోవడం విడ్డూరంగా ఉందని వెనుదిరిగారు. ఈ విషయమై ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్‌ను వివరణ కోరగా ఈనెల 10వ తేదీ మండల సమావేశం నిర్వహించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చామన్నారు. అయితే అధికారులు అందుబాటులో లేని కారణంగా సమావేశాన్ని వాయిదా వేసినట్లు చెప్పారు. తిరిగి సమావేశం ఎప్పుడు నిర్వహించేది అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేస్తామన్నారు.

సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వరరెడ్డి

వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా మొగుళ్లపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఎంపిపి కార్యాలయంలో మండలంలోని సర్పంచ్‌లు సమావేమయ్యారు. నూతన కమిటిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి. ఏకుల ముసలారెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వెంకట్రామయ్య, రాగల రామయ్య, ఆశీర్వాదం, ఫిలిప్, ఇలకోటి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సౌకర్యాల కల్పనకు కృషి: ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపిపి కిరణ్‌గౌడ్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని యర్రగొండపాలెం ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని ఎంపిపి కార్యాలయంలో వైసిపి వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు ఆదిశేషు, ఊనాది బాలమ్మ, ఎంపిటిసి మంగ్లీబాయి, నాసరయ్య, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి. ఏకుల ముసలారెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వెంకట్రామయ్య, రాగల రామయ్య, ఆశీర్వాదం, ఫిలిప్, ఇలకోటి శివారెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని గురిజేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముగ్గులు వేశారు. చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులతో వివిధ ఆటల పోటీలను నిర్వహించి చిన్నచిన్న బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి సుబ్బమ్మ, కె రవణమ్మ, విజయ, నసిమాబానుతో పాటు ఆయాలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా ఈనెల 11వ తేది ఉదయం ఏడు గంటలు నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు యర్రగొండపాలెం మండల విద్యుత్ ఏఈ తలపాటి అల్లూరయ్య శుక్రవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత

బహుమతులు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని భ్రమరాంబ డిగ్రీ కళాశాల నందు ఆ కళాశాల చైర్మన్ భట్టు రమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి నియో జకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు హాజరయ్యారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడివో నాసర్‌రెడ్డి, టిడిపి నాయకులు సుధాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, దేవయ్య, నారాయణరెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

'శ్రీ గాయత్రి'లో సంక్రాంతి సంబరాలు

వేడుకల్లో స్కూల్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పేర్నమిట్ట పరిధిలోని సమతానగర్‌లో ఉన్న శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామలక్ష్మి, డైరెక్టర్ శైలజ, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి, జగదీష్, పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పట్ల నిర్లక్ష్యం

- ఐదేళ్లుగా పెంపుదల చేయని ప్రభుత్వాలు
- కనీస పెన్షన్‌కు నోచుకోని కాంట్రాక్ట్ సిబ్బంది

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో సుదీర్ఘ కాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ అమలులో ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి. నిరంతరం పెరుగుతున్న నిత్యావసర ధరల కనుగుణంగా ప్రతి ఆరు నెలలకొకసారి కరువుభత్యం చెల్లించాలి. ప్రతి ఐదేళ్లకోసారి వేతనసవరణ చేసి.. రెగ్యులర్ ఉద్యోగులతో పాటుగా రిటైర్డ్ ఉద్యోగులకు దామాషా ప్రకారం పెంచవలసి ఉంటుంది. ఆచరణలో అమలుకు నోచుకోవడం కారణంగా ఫ్యామిలీ పెన్షనర్లు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 36 వేల మందికి పైగా సర్వీసు పెన్షనర్లు, మరో 6 వేల మందికి పైగా ఫ్యామిలీ పెన్షనర్లు ఉన్నారు. ఎటువంటి ప్రత్యామ్నాయ ఆర్థిక వెసులుబాటు లేని సింగిల్ పెన్షనర్లు తీవ్రమైన ఆర్థిక సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారు.

వయసు పైబడిన 70 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు ఇచ్చే 10 శాతం క్వాంటం (అదనపు పెన్షన్) పెన్షన్ శాతానికి, 75 సంవత్సరాలు నిండిన పెన్షనర్లకు ఇస్తున్న 15 శాతం క్వాంటం పెన్షన్‌ను 12 శాతానికి గత ప్రభుత్వం తగ్గించింది. ఈ విధంగానూ వారికి వచ్చే పెన్షన్‌ను కోల్పోయిన పరిస్థితి ఉంది.

వాస్తవానికి 2018 జూలై నుంచి ఏడాదికి రెండు డిఏలు (కరువు భత్యం) 2024 డిసెంబర్ నాటికి 13 డిఏలు చెల్లించవలసి ఉంది. గత ప్రభుత్వం మాదిరిగా కూటమి ప్రభుత్వం పెన్షనర్ల గురించి ఆలోచించే పరిస్థితి లేదన్న విమర్శలున్నాయి. గత 2020 ఏప్రిల్ నుంచి 2021 డిసెంబర్ వరకు పిఆర్‌సి బకాయిలు చెల్లించని పరిస్థితి ఉంది. జూలై 2018 నుంచి మార్చి 2024 వరకు డియర్‌నెస్ రిలీఫ్ చెల్లించాలి. గత ఏడెనిమిదేళ్లగా ప్రభుత్వాలు పెన్షనర్ల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెల కాలంలో పది సార్లు కేబినెట్ సమావేశం అయినప్పటికీ పెన్షనర్ల సమస్యలు గురించి చర్చించకపోవడం గమనార్హం. ఉద్యోగ సంఘ నాయకులు పలు పర్యాయాలు ముఖ్యమంత్రి, ఇతర మంత్రివర్గంతో చర్చించినప్పటికీ ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నట్లు పెన్షనర్ల సంఘాలు ఆరోపిస్తున్నాయి.

అమలు కాని హెల్త్ కార్డులు..

పెన్షనర్లకు సంబంధించి వైద్య సేవలకు వెచ్చించే ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించే పరిస్థితి ఉండేది. గత కొంతకాలంగా ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేసింది. మొన్నటివరకు ప్రభుత్వం నోటిపై చేసిన ఆసుపత్రిలలో ఉచిత వైద్య సేవలు అందించారు. గత ప్రభుత్వం నుంచి ప్రస్తుత ప్రభుత్వం వరకు సుమారు రూ.ఐదు వేల కోట్లకు పైగా ఆయా హాస్పిటల్స్‌కు బకాయిలు చెల్లించని కారణంగా హెల్త్ కార్డులపై వైద్యం అందించబోమని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులు ప్రకటించాయి. ఈ కారణంగా గుండె, ఇతర అత్యవసర వైద్య సేవలు పొందే పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.

కనీస పెన్షన్‌కు నోచుకోని కాంట్రాక్ట్ ఉద్యోగులు..

ప్రభుత్వ రంగాల్లో 30 నుంచి 35 ఏళ్ల పాటు కాంట్రాక్ట్ పద్ధతిన సేవలందించే అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్‌అసిస్టెంట్స్, మున్సిపల్, పంచాయతీ, వెలుగు, ఎన్‌ఆర్‌జిఎస్ వివిధ స్కీం వర్కర్లకు సంబంధించి కనీస పెన్షన్ రూ.9 వేలు అమలు కావడం లేదు. ఆప్కాస్ నియాకమైన అన్ని శాఖలలో పనిచేస్తున్న సిబ్బందికి పెన్షన్ అమలు చేయవలసి ఉంది. వివిధ ప్రైవేటు కంపెనీలు, సంస్థలలో సుదీర్ఘ కాలం పనిచేసి రిటైర్ అయిన ప్రైవేటు సిబ్బందికి కేవలం రూ.వెయ్యి నుంచి పది వేలు మాత్రమే పెన్షన్ అందుతోంది. అటువంటి వారికి కనీస పెన్షన్ రూ.పది వేలు అమలు చేయాలి. కేంద్రం ఇటీవల యూనిఫైడ్ పెన్షన్‌ను ప్రకటించటింది. ఈ పెన్షన్ విధానం నష్టదాయకమైనదిగా పెన్షనర్లు పేర్కొంటున్నారు. దీని స్థానే పాత పెన్షన్ అమలు చేయాలని, పెన్షనర్ల సమస్యలు తక్షణం పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ నేతృత్వంలో ఒంగోలులో సభ నిర్వహించనున్నారు.

త్రిపురాంతకం దేవస్థానం ఈవోగా రజనీకుమారి

బాధ్యతలు స్వీకరిస్తున్న రజనీకుమారి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలోని శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నూతన కార్యనిర్వహణాధికారిగా డి.రజనీకుమారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముందుగా ఆమె త్రిపురాంతకేశ్వర స్వామి వారి మరియు శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు ఈవోను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దేవాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకు ఉద్యోగుల ధర్నా

ధర్నా చేస్తున్న సహకార ఉద్యోగులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సహకార బ్యాంకు ఉద్యోగుల వయో పరిమితి 62కు పెంచాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నాడు సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ డిమాండ్ చేసింది. రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) పిలుపు మేరకు ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అయ్యపరెడ్డి, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి రామాంజిరెడ్డి, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరావు, బాపట్ల జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ప్రకాశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శంకర్, కన్వీనర్ రామిరెడ్డి తదితరులు మాట్లాడారు. అనంతరం పిడిసిసిబి సిఇఓకు వినతిపత్రం అందించారు.

అమిత్‌షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన

నిరసన తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి-మద్దిపాడు

అంబేద్కర్ అవమానిస్తూ మాట్లాడిన అమిత్‌షాను కేంద్రమంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ అన్నారు. అంబేద్కర్‌ని పార్లమెంట్లో అవమానిస్తూ అమిత్‌షా మాట్లాడిన మాటలకు నిరసనగా మండలంలోని నాగన్నపాలెం, తెల్లబాడులో అంబేద్కర్ విగ్రహాల వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకురాలు ఉబ్బా ఆదిలక్ష్మి, బోరిగ శ్రీను, నాగరాజు, చంద్రయ్య, హనుమంతురావు, ఎలీషా, యువతి, యువకులు పాల్గొన్నారు.


అర్జీ ఇస్తున్న సంఘం నాయకులు

కౌలు రైతుకు పంట రుణాలివ్వాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గుర్తింపు కార్డులున్న కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ఏపి కౌలు రైతు సంఘం విజ్ఞప్తి చేసింది. శుక్రవారం నాడు ఆ సంఘ జిల్లా కార్యదర్శి వేశపోగు బాలకోటయ్య, టి శ్రీకాంత్ లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్‌తో సంప్రదింపులు జరిపారు. బాలకోటయ్య మాట్లాడుతూ ఖరీఫ్ పూర్తయినప్పటికీ కౌలు రైతులపట్ల బ్యాంకర్లు ఉదాసీనంగా ఉన్నారని, కనీసం, రబీ సీజన్ కైనా గుర్తింపు కార్డులున్న కౌలుదారులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకర్లు పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆశించిన దిగుబడి రాక, గిట్టుబాటు ధర లభించక కౌలు రైతు కుదేలవుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కౌలు రైతును ఆదుకునేందుకు జోక్యం చేసుకోవాలని కోరారు. సహకార బ్యాంకులతో పాటు జాతీయ బ్యాంకులన్నీ ఋణాలు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

సీఎం చంద్రబాబుతో టిడిపి కన్వీనర్ బాబురావు

చంద్రబాబును కలిసిన బాబూరావు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు సిఎం చంద్రబాబు నాయుడును శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో కలిశారు. మండలంలోని పలుసమస్యలను ఆయనకు వివరించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని సీఎం తెలిపినట్లు కన్వీనర్ బాబురావు తెలిపారు.

సిఎం సహాయానిధి చెక్కులు అందచేస్తున్న గొట్టిపాటి లక్ష్మీ

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి-దర్శి

తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తన నివాసం వద్ద రూ.9.52 లక్షల విలువైన సిఎం సహాయానిధి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. దుగ్గంపూడి బాల రాంబాబు కు రూ.1.76లక్షలు, తానంచింతల సమరాజ్యంకు రూ.1,20,980, నారపుశెట్టి శ్రీనివాసులుకు రూ.4,79, 500, మామిడి శ్రావణికి రూ.1.10లక్షలు, ఇజ్జగిరి తిరుపతమ్మకు రూ.65వేలు అందజేశారు. కార్యక్రమంలో ముండ్లమూరు టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను ఉన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో 299 అర్జీలు

ప్రజాశక్తి-కొండపి

తహాశీల్దారు పి మురళి

మండలంలోని నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో 299 అర్జీలు వచ్చినట్లు తహాశీల్దారు పి మురళి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులను డిసెంబర్ 6 నుంచి 2025 జనవరి 7వరకు నిర్వహించినట్లు తెలిపారు. సర్వే కొలతల కొరకు 130, రెవిన్యూ పరంగా 169 అర్జీలు వచ్చాయని తెలిపారు. అందులో రెవెన్యూ పరమైన 74, సర్వే కొలతలు 17 కలిపి 91 అర్జీలను అప్పుడికప్పుడు పరిష్కారం చేసినట్లు తెలిపారు. మిగిలిన 208 అర్జీలను 45 రోజులలోపు పరిష్కరిస్తామని తెలిపారు.

చోరీకి గురైన ట్రాక్టర్ లభ్యం

ప్రజాశక్తి-కొండపి

దొరికిన ట్రాక్టర్, ట్రాలి

మండల కేంద్రమైన కొండపిలో 2024 డిసెంబర్ 1న దొంగతానికి గురైన ట్రాక్టర్, ట్రక్కును పట్టుకున్నట్లు ఎస్ఐ ప్రేమకుమార్ తెలిపారు. కొండపి గ్రామంలోని కామేపల్లి రోడ్డులో ఉన్న గ్రామానికి చెందిన గుమ్మళ్ల రాంబాబు ట్రాక్టర్, ట్రాలీలు దొంగతనానికి గురైనట్లు పిర్యాదు అందినదని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామస్తుడు దొంగిలించినట్లు తేలిందని తెలిపారు. ఆ విషయం తెలుసుకొన్న పొలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ట్రాక్టర్‌ను, ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో శుక్రవారం హాజరుపర్చినట్లు తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-దర్శి

బహుమతులు ఇస్తున్న ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 22న 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ పరీక్షల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ప్రభుత్వ హైస్కూల్‌లో అభినందన సభ నిర్వహించారు. గౌతమి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎ నాగేంద్రబాబు మెమొంటోలు, సర్టిఫికెట్‌లు అందజేశారు. మండల మొదటి బహుమతి శ్రీవివేకానంద స్కూల్‌కు చెందిన కె అర్చన, రెండవ బహుమతి సురేంద్రబాబు, 3వ బహుమతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పి జెస్సికకు అందజేసి అభినందనలు తెలిపారు. పరీక్ష రాసిన వారిలో ప్రతిస్కూల్‌కు ముగ్గురికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పట్టణ కార్యదర్శి పి కాశిం మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలుగు తీసేందుకే ఎస్ఎఫ్ఐ మోడల్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. సమస్యలపై కోసం పోరాటాలే కాకుండా ఇలాంటి పరీక్షలు నిర్వహించడం మంచి పరిణామమని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె విజయ్ మాట్లాడుతూ జిల్లాలో 5వేల మంది పరీక్ష రాశారని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు అట్లూరి రామారావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరస్వామి, నాగేశ్వరరావు, ఆనంద్, బాబు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకే షెడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-దర్శి

గోకుల షెడ్డును ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

రైతు సంక్షేమం ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద నేడు గోకుల్ షెడ్యూల్ ప్రారంభించడం శుభ పరిణామమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని బసిరెడ్డిపల్లెలో శుక్రవారం గోకులం షెడ్‌ను ప్రారంభించారు. పాడి పరిశ్రమ అభివృద్ధి పరిచేందుకు గేదెలకు అవసరమైన షెడ్ల నిర్మాణానికి 90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం ఎంతో ఉపయోగ పడు తుందన్నారు. గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం దారులకు షెడ్లను కేటాయించినట్లు తెలిపారు. నియోజక వర్గంలో 150 షెడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ అభివృద్ధి, సంక్షేమం, ప్రజల అవసరాలు తీర్చే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మంచి పనులు చేసే మంచి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరించాలని, ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, బసిరెడ్డిపల్లి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలు

ప్రజాశక్తి-కొండపి

బి తిరుమలరావు

అన్నం కాశమ్మ

మండలంలో వెన్నూరు గ్రామంలో జాతీయ ఉపాధి హామి పనులపై జరుగుతున్న సామాజిక తనిఖీలలో బారీ స్థాయిలో అక్రమాలు వెలుగు చూచాయి. పనికి వెళ్లని వారికి, పనులు చేయకుండాలనే బిల్లులు చెల్లించినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. పంచాయితీలో రూ.2,20,798 అవినీతి జరిగినట్లుగా గుర్తించారు. అందులో బినామి మస్టర్‌లో రూ.1,18,913, కొలతలలో రూ.1,01,685 ఉన్నట్లుగా బృందం తెలిపారు. పనికి పోలేని మంచానికే పరిమితమైన వయస్సుమీరిన ముదసలివారికి, స్టాండుపై నడిచే ముసలి వారికి సైతం మస్టర్లు వేసి ఉపాది హామి నిదులు క్షేత్రస్థాయి సిబ్బంది స్వాహ చేశారు. గ్రామంలో బోయపాటి తిరుమలరావు పనికి వెళ్లే పరిస్థితులో లేడు. మంచానికే పరిమితమై ఉన్నాడు. ఆయన ఉపాది హామి పనులు చేసినట్లు నమోదు చేసి నిదులు స్వాహ చేశారు. అన్నం కాశమ్మ కూడా నడవలేని స్థితిలో ఉండి స్టాండుపై తమ పనులు చేసుకుంటూ ఉంటుంది. ఈమె కూడా పనిచేసినట్లుగా నమోదు చేసి నిదులు స్వాహ చేశారు. పాలపర్తి తిరుపతమ్మ, పాలపర్తి సరోజనమ్మ, కూడా పనికి వెళ్లలేదని, అయిన వారి పేర్లు కూడా నమోదు చేసి నిదులు స్వాహ చేశారు. వీటన్నింటిని సామాజికి తనిఖీ బృందం గుర్తించి గ్రామ సభలో వెల్లిడం జరిగిందని ఎస్ఆర్‌పి వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జి సంధ్యారాణి, పంచాయితీ కార్యదర్శి, డిఆర్‌పి ఓబులేసు పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - దర్శి

విద్యార్థులతో సహజానంద కరస్పాండెంట్ శ్రీనివాసరావు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ మాట్లాడారు. కార్యక్రమంలో కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ జి వేణు, తెలుగు లెక్చరర్ పాల్గొన్నారు.

తాళ్లూరు : మండలంలోని వెలుగువారిపాలెం పాఠశాలలోని అంగన్‌వాడి కేంద్రంలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముగ్గులు, భోగిమంట వేసి చిన్నారి బాలబాలికలకు స్వీట్స్ పంచిపెట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ రమణమ్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కొండపి : మండలంలోని పెట్లూరు గ్రామంలోని శ్రీ సహజానంద హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు ఆధ్వర్యలో నిర్వహించారు. రంగవల్లికలు, టగా పోరు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

యాదవ అన్నదాన సత్రం సమావేశంలో కమిటీ సభ్యులు

అన్నదాన సత్రం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వెలుగొండ యాదవ సత్రం నూతన అధ్యక్షులుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి పిన్నిక హరికుమార్ ఎన్నికయ్యారు. ముక్కోటి ఏకాదశి నిర్వహించారు. తన తండ్రి సమయం నుంచి సత్రాభివృద్ధికి తమ కుటుంబం ఈ ప్రాంత వాసుల మద్దతుతోటి అభివృద్ధి దిశలో పయణింపచేస్తున్నదని అన్నారు. తన వంతు కర్తవ్యంగా తాను కూడా సత్రాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. మార్కాపురం డివిజన్ ప్రాంతమే కాక ఒంగోలు, గుంటూరు, విజయవాడ లాంటి సుసుదూర ప్రాంతానికి చెందిన భక్తులు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనకు జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మిప్రసాద్‌యాదవ్ ఘనంగా సన్మానించారు.

యంత్రాలను తనిఖీ చేస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

యంత్రాల పరిశీలన

ప్రజాశక్తి-సిఎస్.పురం

కమ్యూనిటీ హైరింగ్ సెంటర్స్‌లో భాగంగా రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు గత ప్రభుత్వంలో ఇచ్చిన యంత్ర పరికరాలను గిద్దలూరు ఎడిఎ బాలాజీనాయక్ శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం యంత్ర పరికరాలు రైతులకు అందుబాటులో ఉన్నాయో లేదోనని తనిఖీ చేశారు. కార్యక్రమంలో కనిగిరి, వెలిగండ్ల, సిఎస్ పురం ఎఒ పి జ్యోష్నదేవి, పి రంగకృష్ణ, బి సంపత్‌కుమార్, ఎఇఒ పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న బొమ్మనబోయిన వెంగయ్య

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-సిఎస్ పురం

స్థానిక ఒడియరాజుల నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పామూరు టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, క్లస్టర్ ఇన్‌చార్జి ఎంసీ మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, కె వెంకటకొండయ్య, బత్తుల శ్రీను, జగన్నాథం లక్ష్మి, రామకృష్ణంరాజు, బండారు వెంకట స్వామి, బత్తుల రమణయ్య, బండారు వెంకటరామయ్య, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు బండారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-కొండపి

కొండపిలో ప్రారంభించిన నియోజకవర్గ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటులో 2వ రోజు మూడు మ్యాచ్‌లు జరిగినట్లు ఎన్ఆర్‌కే యూత్ కమిటి సభ్యులు తెలిపారు. కొండపి మండలానికి చెందిన తాటాకులపాలెం, దేవిరెడ్డిపాలెం టీంలకు జరిగిన మ్యాచ్‌లో దేవిరెడ్డిపాలెం టీం గెలుపొందింది. కట్టావారిపాలెం, కొండపిలోని గొడుగులపాలెం టీంలకు జరిగిన మ్యాచ్‌లో గొడుగులపాలెం టీం గెలుపొందింది. శింగరాయకొండ టీంకు కందుకూరు టీంలకు జరిగిన మ్యాచ్‌లో కందుకూరు టీం గెలుపొందినట్లు తెలిపారు.

రహదారిని ఆక్రమించి.. గృహాన్ని నిర్మించి..

రాకపోకలకు ప్రజల అవస్థలు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ఓ వ్యక్తి రహదారిని ఆక్రమించి గృహ నిర్మాణం చేపట్టాడు. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని చింతమోటు గ్రామంలో ఎస్సి, బీసీలకు గతంలో ప్రభుత్వం నివేసనా స్థలాలు కేటాయించింది. ఆ స్థలాల్లో లబ్ధిదారులు గహాలు నిర్మించుకున్నారు. ప్రభుత్వ లేఅవుట్ ప్రకారం ఒకటో నంబరు ప్లాటును యలవర్తి కామేశ్వరరావుకు ప్రభుత్వం కేటాయించింది. దాన్ని యలవర్తి రవీంద్ర అనే వ్యక్తి కొనుగోలు చేశాడు. లేఅవుట్ ఏర్పాటు చేసిన సమయంలో ఒకటో నెంబర్ ప్లాట్ కు ముందు స్థలం క్రాస్‌గా రావడంతో ప్లాటు కేటాయించడానికి స్థలం సరిపోకపోవడంతో రెండు ప్లాట్లకు సంబంధించిన విధంగా స్థలాన్ని ఖాళీగా వదిలేశారు. దీంతో ఒకటవ నెంబర్ ప్లాట్ కొనుగోలు చేసిన రవీంద్ర ఈ ప్లాట్ తో పాటు ప్రభుత్వం కింద వదిలేసిన స్థలాన్ని కూడా ఆక్రమించుకుని గహ నిర్మాణం చేపట్టారు. రహదారిని కూడా 4 అడుగులకు మేర ఆక్రమించి నిర్మాణం చేపట్టాడు. దీంతో ఈ రహదారి పూర్తిగా కుదించుకు

రహదారిని ఆక్రమించి నిర్మించిన గృహం ఇదే..

పోయింది. ఫలితంగా రాకపోకలు సాగిం చేందుకు లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 12 అడుగులు వెడల్పు కలిగిన ఈ రహదారి ప్రస్తుతం ఎనిమిది అడుగులు మాత్రమే ఉంది. దీంతో ట్రాక్టర్లు, ట్రైరుబండ్లు, ఇతర పెద్ద వాహనాలు రాకపోకలు సాగించే పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది. ఈ రహదారిలో సిసి నిర్మాణాన్ని చేయటానికి స్థలం సరిపోకపోవడంతో రోడ్డు వేసే పరిస్థితి లేకుండా పోయిందని స్థానికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి

ప్రభుత్వ పోరంబోకు స్థలంచ రహదారిని కూడా ఆక్రమించి గహ నిర్మాణం చేపట్టిన రవీంద్ర పై అధికారులు తగిన చర్యలు చేపట్టి ఆక్రమణలు తొలగించి రహదారిని అభివద్ధి చేయాలని కోరుతూ ఇటీవల స్థానికులు తహశీల్దారు మేక శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ లేఅవుట్ ప్రకారం ఈ రహదారి సగానికి పైగా ఆక్రమించి గహ నిర్మాణం చేపట్టడాన్ని గమనించిన తహశీల్దారు దీనిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. లేఅవుట్ ప్రకారం కేటాయించిన ప్లాట్ తో పాటు ఖాళీగా ఉన్న ప్లాట్లను కూడా ఆక్రమించుకోవడమే కాక రహదారిని కూడా ఆక్రమించటం సరికాదన్నారు. ఆ స్థలాన్ని తాను స్వయంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని స్థానికులకు తహశీల్దారు హామీ ఇచ్చాడు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- బట్టిప్రోలు

మండల పరిధిలోనిపెద్దపులివరు విద్యుత్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎఇ శాంత కుమారి తెలిపారు. పెద్దపల్ల వర్రు గ్రామ పరిధిలోని పెద్దపాలెం, అక్కివారిపాలెం, జిలుగువారిపాలెం, గుత్తవారి పాలెం, ఓలేరు, దాసరిపాలెం, కన్నెగంటి వారి పాలెం, కోళ్ల పాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆమె వివరించారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందితో సహకరించాలన్నారు.

కొల్లూరు : కొల్లూరు సబ్ స్టేషన్‌లో మెయింటినెన్స్ పనులు నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ఉదయం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఎఇ తెలిపారు. కొల్లూరు, బోస్‌నగర్ ,గాంధీనగర్, క్రాప ,రావికంపాడు ,తాడిగిరిపాడు, అబ్బన గూడవల్లి ,దోనే పూడి, కోటిపల్లి, చిన్న పులివర్రు, గాజులంక పెసర్లంక ,ఆవులవారిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఈపూరు లంక సబ్‌స్టేషన్ పరిధిలో సుగ్గున లంక పీడర్ పరిధిలోని సుగ్గున లంక ,చిలుమూరు లంక , అన్నవరపు లంక ,కనిగిరి లంక గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఉల్లాసంగా క్రికెట్ పోటీలు

సెమీస్ కు చేరిన గుంటూరు, చెన్నై జట్లు

ప్రజాశక్తి-మేదరమెట్ల

రావినూతలతో నిర్వహిస్తున్న సంక్రాంతి క్రికెట్ కప్ పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం ఉదయం డిజిసిఎ గుంటూరు జట్టు, మస్తాన్ 11 మార్టూరు జట్టు తలపడ్డాయి. టాస్ గెలిచిన మార్టూరు జట్టు తొలుత బ్యాటింగ్‌ను ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 116 పరుగులు చేసింది. అనంతరం 117 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన జిడిసిఎ గుంటూరు జట్టు 18.2 ఓవర్లలో 9 వికెట్లను కోల్పోయి 120 పరుగులు చేసి విజయం సాధిం చింది. ఈ జట్టులోని మహిప్ కుమార్ టోర్నమెంట్‌లోని తొలి అర్ధ సెంచరీని నమోదు చేశారు. 47 బాల్సలు ఆడి నాలుగు ఫోర్లు, ఒక సిక్స్ 53 పరుగులు

మ్యాచ్ లో తలపడుతున్న ఎంఆర్‌సిసి చెన్నై, ఎంఐఎస్ రాఖీస్ చెన్నై జట్లు

చేశారు. ఇదే జట్టుకు యాదవ్ బౌలింగ్‌లో 4 ఓవర్లు వేసి 27 పరుగులు ఇచ్చి 4 వికెట్లను తీశాడు. మధ్యాహ్నం మ్యాచ్‌లో ఎంఆర్‌సిసి చెన్నై, ఎంఐఎస్ రాఖీస్ చెన్నై జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఎంఆర్‌సిసి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లను కోల్పోయి 154 పరుగులను చేసింది. అనంతరం 155 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఎంఐఎస్ రాఖీ చెన్నై జట్టు కేవలం 14.1 ఓవర్లలో 72 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది గుంటూరు, చెన్నై జట్లు సెమీస్‌కు చేరాయి.

నేటి మ్యాచ్‌లు ఇవే...

శనివారం ఉదయం ఇండియన్ బ్యాంక్ ఎస్ఆర్‌సి చెన్నై వర్సెస్ థండర్ బోర్డ్స్ 11 తిరుపతి జట్లు తలపడనున్నాయి. మధ్యాహ్నం సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ వర్సెస్ ఎస్‌కెఎం సిసి లెవెన్ చెన్నై జట్లు తలపడనున్నాయి.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో ఐలవరం-2 సచివాలయాన్ని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దారా రవి కిర్మణయి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, ఎపిఒ శివపార్వతి, పంచాయతీ కార్యదర్శి కోటా శ్రీనివాసరావు, నాయకులు ఎడ్ల జయసిలరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దాతలు

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల

కష్టాలలో ఉన్న పేదలను ఆదుకోవడానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎప్పుడూ ముందుంటుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ తెలిపారు. బాపట్ల పట్టణం ఇస్లాం పేటకు చెందిన పాల్వాయి డేవిడ్ కార్మికుడిగా పని చేస్తూ ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. అందులో భాగంగా ఫ్రెండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డేవిడ్‌కు శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,న అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణ రాజు, బండి శ్రీనివాసరావు,యాశం రాజా రమేష్, శ్రీను పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల బలప్రదర్శన

ప్రజాశక్తి-పర్చూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అన్నంబొట్లవారిపాలెంలో ఒంగోలు జాతి గిత్తల బల ప్రదర్శన పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. గోరంట్ల రత్తయ్య చౌదరి ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు ఈనెల 16 వరకూ జరుగుతాయని నిర్వాహకులు కొనకంచి సుబ్బారావు తెలిపారు. 9 క్వింటాళ్ల బండను 15 నిమిషాల సమయంలో ఎక్కువ దూరం లాగిన జతను విజేతగా ప్రకటిస్తారని తెలిపారు. శుక్రవారం 4 పళ్ళ విభాగంలో జరిగే పోటీలో 10 ఎడ్ల జతలు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా 30,116, రెండవ బహుమతిగా 20,116, మూడవ బహుమతిగా రూ.18,116, నాల్గవ బహుమతి రూ.15,116, ఐదవ బహుమతిగా రూ.12,116 అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి విభాగంలో 9 బహుమతులు ఉంటాయని తెలిపారు. కడపటి వార్త అందే సరికి పల్నాడు జిల్లా, చాగంటి శ్రీనివాసరావుకి చెందిన ఎడ్ల జత 15 నిమిషాల వ్యవధిలో 9 క్వింటాళ్ళ బండను 4,034 అడుగుల దూరం లాగి ముందంజలో ఉంది. ఎడ్ల బల ప్రదర్శన పోటీలను తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాలను ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో పండుగ వాతావరణం నెలకొంది.పర్చూరుతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ పోటీలను తిలకించేందుకు వచ్చారు. వ్యాఖ్యాతలుగా రాయంకి వేమారెడ్డి, గూడ శ్రీనివాసరావు, అంపైర్ గా పెద్దిరెడ్డి సుబ్బారెడ్డి వ్యవహరిస్తున్నారు.

బండ లాగుతున్న ఎడ్ల జత

మాట్లాడుతున్న డాక్టర్ వి. మోహనరావు

జాతీయ యువజన దినోత్సవం

ప్రజాశక్తి-అద్దంకి

కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం, విశ్వ హిందీ దినోత్సవం, సంక్రాంతి సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భ:గా జనవరి 12న వివేకానంద జయంతిని పురస్కరించకుని యువత బాధ్యత-భారతదేశ భవిష్యత్తు అనే అంశం పై ప్రిన్సిపల్ డాక్టర్ వి మోహనరావు మాట్లాడారు. హిందీ అధ్యాపకులు సత్యనారాయణ మాట్లాడుతూ హిందీ అంతర్జాతీయ భాసగా ఎదుగుతున్న విధానం గురించి వివరించారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గులు, ఫ్యాన్సి డ్రస్, వాలీబాల్ పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకుడు శిఖామణి, తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ అనిత,ఫిజిక్స్ లెక్చరర్ వి.ప్రసాద్ పాల్గొన్నారు.

రిలే దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

సమస్యలు పరిష్కరించకుంటే

మరోసారి సమ్మె తప్పదు

మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయకుంటే మున్సిపల్ కార్మికులు మరోసారి సమ్మె చేయక తప్పదని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గత సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయం వద్ద కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను చీకటి శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడారు. సమస్యల పరిష్కారం పట్ల నాయకులు, అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్, మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పోకల కోటేశ్వరరావు, నగర కార్యదర్శి టి.విజయమ్మ, యు.కుమారి, కె.గోపి, వై.రవి, ఎం రాంబాబు, కె.వెంకటేశ్వర్లు, జాలయ్య, అనిల్, బి.అరుణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. శుక్రవారం నాడు ఐద్వా, సిఐటియు, డివైఎఫ్ఐ సంయుక్తంగా స్థానిక కేశవరాజు కుంటలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో భవన్నారాయణ, సరస్వతి విజయలక్ష్మి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న రమాదేవి

అరుదైన వ్యాధికి

'కిమ్స్'లో అంతర్జాతీయ ప్రమాణాలతో చికిత్స

ప్రజాశక్తి-ఒంగోలు

37 సంవత్సరాల భవన కార్మికుడు గత మూడేళ్లుగా అన్నం, నీరు మింగటానికి తీవ్రమైన ఇబ్బంది పడుతున్నాడు. ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో జీర్ణకోశ మరియు కాలేయ విభాగంలో నిష్ణాతులైన డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డిని సంప్రదించారు. డాక్టర్ జగదీశ్వరరెడ్డి, డాక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. అన్న ప్రేగులో కండరం బిగుతుగా మారడం వల్ల ఈ సమస్య వచ్చిందని నిర్ధారించారు. దీనికి కోత, కుట్టు లేకుండా ఎండోస్కోపీ (పర్ ఓరల్ ఎండోస్కోపిక్ మైటోమీ) ద్వారా బిగుతుగా ఉన్న కండరాన్ని సడలించారు. అతి తక్కువ ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలతో, తక్కువ సమయంలో రోగికి దీర్ఘకాలికంగా ఉన్న సమస్యను నయం చేశారు. ఈ సందర్భంగా ఈడీ గిరినాయుడు మాట్లాడుతూ ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో కిమ్స్ హాస్పిటల్స్, ఒంగోలులోనే అతి తక్కువ ధరలలో లభ్యమవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా వైద్యబృందాన్ని హాస్పిటల్ సిఒఒ కె.అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ శ్రీహరిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న కిమ్స్ వైద్యులు

ఇళ్లస్థలాలివ్వాలని ధర్నా

ఒంగోలు నగరంలోని ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం

మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-మద్దిపాడు

పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. మండల కేంద్రమైన మద్దిపాడు గ్రామంలో రైతు మద్దా శివరామకృష్ణ నిర్మించుకున్న మినీగోకులం షెడ్డును ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్, కలెక్టర్ ఏ తమీమ్‌అన్సారియాతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాల్వలు, చెక్ డ్యాములు, పశువుల షెడ్డుల నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఈ క్రమంలో జిల్లాకు 1131 షెడ్లు మంజూరయ్యాయని చెప్పారు. వీటిలో 1040 షెడ్లు ప్రారంభించామని, 474 షెడ్లు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి త్వరగా పూర్తి చేస్తామని, అవసరమైన వారికి కొత్త షెడ్లను కూడా మంజూరు చేస్తామని ప్రకటించారు. సంక్రాంతి అంటేనే పశువుల పండుగ అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. పాడి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గతంలోనూ రైతులకు సైలేజ్ గడ్డిని అందించిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీరాణి, డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, డి.పి.ఓ. వెంకట నాయుడు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, తహశీల్దార్ సుజన్ కుమార్, ఏపీడి వెంకటస్వామి, ఏపీవో ధనుంజయ్ వర్మ, సిడిపిఓ ఇవాంజలిన్, సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్

కోడిపందేల నిర్వాహకులపై

కఠిన చర్యలు

ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల దష్ట్యా దొంగతనాలు, కోడిపందేలు, పేకాట, ఇతర జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో పలు సూచనలు చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందేలు, జూదం, మట్కా వంటి వాటి వల్ల అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. కనుక జిల్లాలో కోడిపందేలు, జూదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, మట్కా నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు, విహారయాత్రలకు, తీర్థయాత్రలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు.

పేద కుటుంబాలకు

ఆర్థికాభివృద్ధి కల్పించడమే లక్ష్యం

బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పేదరికంపై పోరాటం చేయడం, పేదరికంలో ఉన్న కుటుంబాలకు ఆర్థికాభివద్ధి కల్పించడమే జిల్లా యంత్రాంగానికి ఉన్న ముఖ్య లక్ష్యమని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణప్రసాద్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో దిశ (జిల్లా అభివద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం చైర్మన్, పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. 15 శాఖలలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న 44 పథకాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 డాక్యుమెంటరీని ఎంపి కష్ణప్రసాద్, కలెక్టర్ జె.వెంకటమురళి కలిసి విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో 67 పథకాలు నడుస్తుంటే 44 పథకాల వివరాలనే ఇవ్వడంపై అధికారులను ప్రశ్నించారు. సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో జిల్లా అధికారులు ఉండరాదని, ఇలాంటివి భవిష్యత్తులో పునరావతం కారాదన్నారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా వైద్యశాల ఏర్పాటుపై అవసరమైన ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. 100 పడకలతో సామాజిక వైద్యశాల మంజూరు కోసం కేంద్రం దష్టికి తీసుకువెళ్తానన్నారు. అద్దంకిలో 50 పడకల సామాజిక వైద్యశాల, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కషి చేస్తామన్నారు. కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ కేంద్రం నిధులతో అమలయ్యే పథకాలు ప్రజలకు వర్తించేలా అధికారులు పనిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ప్రకాశం జిల్లా జడ్పీ సీఈవో చిరంజీవి, గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతిబసు, రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ కృష్ణప్రసాద్

ఓఎంసీలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సచివాలయాల సిబ్బంది ఏర్పాటుచేసిన సంబరాల కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కే వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలకు మేయర్, కమిషనర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మేనేజర్ పి శ్రీహరి, డిఈఈ పద్మజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కల్పన, ఎన్జీవో నాయకులు శరత్, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేయర్ సుజాత

విజయవాడ నుంచి గూడూరు వరకు

నాలుగో రైల్వే లైన్ మంజూరు

బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

విజయవాడ నుంచి గూడూరు వరకు నాలుగో రైల్వే లైన్ మంజూరు అయ్యిందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కష్ణప్రసాద్ వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన దిశ(జిల్లా అభివద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశంలో బాపట్ల జిల్లా అభివద్ధి కోసం కేంద్రం మంజూరు చేసిన పలు ప్రాజెక్టులను వివరించారు. రేపల్లె నుంచి బాపట్ల వరకు కొత్తగా రైల్వే లైన్ మంజూరు చేస్తూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీ కృష్ణప్రసాద్ ప్రకటించారు. ప్రస్తుతం రైల్వే మూడో లైన్ నిర్మాణం జరుగుతుండగా నాల్గవ రైల్వే లైన్ నిర్మించాలని పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో ఆయా జిల్లాల ప్రజల ప్రయాణ ఇబ్బందులన్నీ తొలగిపోతాయన్నారు. నాల్గవ రైల్వే లైన్ నిర్మాణంతో బహుళ ప్రయోజనం ఉంటుందన్నారు. తెనాలి-రేపల్లె రైల్వే మార్గంలో రెండవ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర మంత్రి ఉత్తర్వులు మంజూరు చేశారన్నారు. వేమూరు నియోజకవర్గ ప్రజల కొరకు డెల్టా ఎక్స్ ప్రెస్ నిలపడానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. మచిలీపట్నం నుండి ఒంగోలు వరకు ఉన్న 216 జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరింప చేయడానికి కేంద్రం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.